తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
11 జూన్ 2026
పేజీలు : 08
Follow :

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై సమావేశం



- ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ లెవల్ ఏజెంట్ నియమించాలి
- రాజకీయ పార్టీలకు అదనపు కలెక్టర్ వెంకట చారి సూచన
- జూన్ 25 నుంచి అక్టోబర్ 1 వరకు సవరణ కార్యక్రమం

**కోడంగల్, జూన్ 10 (జనంసాక్షి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 కార్యక్రమంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ వెంకట చారి సమావేశం నిర్వహించారు. కోడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, రెవెన్యూ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి రాజకీయ పార్టీ తమ తరపున ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక బూత్ లెవల్ ఏజెంట్ ను నియమించాలని అదనపు కలెక్టర్ వెంకట చారి సూచించారు. భారత ఎన్నికల సంఘానికి ఓటరు జాబితాల తయారీ, సవరణలపై పూర్తి అధికారం ఉందని, ఓటర్ల జాబితాల సమగ్రతను కాపాడేందుకు ఈ సవరణ కార్యక్రమం చేపట్టబడు తోందని వివరించారు. ప్రజలు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వలస వెళ్తుండటంతో ఓటరు జాబితాల్లో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ఒకే వ్యక్తి పేరు ఎక్కువ ప్రాంతాల్లో నమోదవడం, మరణించిన ఓటర్ల పేర్లు కొనసాగడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు.

**జూన్ 25 నుంచి అక్టోబర్ 1 వరకు సవరణ**

జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి గణన నిర్వహించనున్నారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించి, ఆగస్టు 30 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరించనున్నారు. సెప్టెంబర్ 28 వరకు పరిశీలనలు, విచారణలు పూర్తి చేసి అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు అదనపు కలెక్టర్ వెంకట చారి వివరించారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండి, అనర్హులైన వారి పేర్లు తొలగించబడేలా రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ చురుకుగా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రెవెన్యూ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వద్దు, మట్టి పాత్రలే ముద్దు

- గంగాసాగర్ గ్రామసభ సంచలన నిర్ణయాలు, తీర్మానాలు పాటించాల్సిందే
- గంగాసాగర్‌లో సామూహిక మట్టిపాత్రలో వంటలు తప్పనిసరి
- యాలాల మండల ఎంఈఓ మహిపాల్ రెడ్డి

2



**లోపలి పేజీలో**

## ఉప్పల్ ఎక్స్ రోడ్స్‌లో 'సురక్షితంగా చేరుకుందాం' రహదారి భద్రత కార్యక్రమం

2

- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలు భద్రం
- హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరి
- వర్షాకాలంలో మరింత జాగ్రత్తగా ఉండాలి



## అధిక ఫీజులతో జర్నలిస్టులు సతమతం

**ప్రయివేటు పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించండి**
**డీఈవో యాదయ్యకు హెచ్ యూజే వినతి**

**హైదరాబాద్, జూన్ 10 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లో పని చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించాలని హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే - టీడబ్ల్యూజేఎఫ్) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు హైదరాబాద్ డీఈవో యాదయ్యను బుధవారం హెచ్ యూజే కార్యదర్శి బి జగదీశ్వర్, ఉపాధ్యక్షులు ఎస్ మాధవరెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు చిట్యాల మధుకర్ కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజులతో తల్లిదండ్రులతో జర్నలిస్టుల కూడా సతమతం అవుతున్నారని తెలిపారు. పిల్లల ఫీజులు కట్టలేక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల్లో ఎక్కువ మందికి సరైన వేతనాల్లేవని పేర్కొన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా మీడియా, పాత్రికేయులు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేది కూడా జర్నలిస్ట్ లేనని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని ప్రస్తుత విద్యా సంవత్సరం (2026-27)లో ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతానికి తగ్గకుండ జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు నిర్మాణ పనులు కాగితాలకే పరిమితమయ్యాయి

- పోరు దీక్షను ఉధృతం చేస్తాం
- మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్

2



## శేరిలింగంపల్లిలో నీటి నిల్వలను తక్షణమే తొలగించండి - సిఎంసి కమిషనర్

**శేరిలింగంపల్లి, జూన్ 10 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి జోన్ పరిధిలో లోతట్టు ప్రాంతాలు, ప్రధాన రహదారులపై నిలిచి ఉన్న వర్షపు నీటిని తక్షణమే తొలగించాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, సీనియర్ ఐఏఎస్ అధికారిని సృజన బుధవారం సిఎంసి అధికారులకు, శేరిలింగంపల్లి జోన్ ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులకు తెలియజేశారు. మంగళవారం సాయంత్రం అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షానికి గచ్చిబౌలి ప్రధాన రహదారి పూర్తిగా జలమయమైన నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ కార్యాలయంవద్ద రోడ్డుపై వర్షపు నీరు తీవ్ర ఇబ్బందులను సృష్టిస్తున్న విషయం కమిషనర్ దృష్టికి రావడంతో ఆమె సంబంధిత అధికారులతో కలిసి ఘటనా స్థలికి చేరుకొని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. చేశారు. తనిఖీలలో భాగంగా స్థానికంగా ఉన్న సంతోష్ ధాబావద్ద సైతం నీరు నిల్వ ఉండడాన్ని పరిశీలించి వెంటనే తగిన చర్యలు చేపట్టాల్సిందిగా అధికారులకు గట్టి సూచనలు చేశారు.



వర్షపు నీరు అడ్డంకులను తొలగించి ఎక్కడా వరద నీరు నిలవకుండా నేరుగా చెరువులోకి కలిసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సాధారణ ప్రజలకు, ప్రయాణికులకు, ఉద్యోగులకు రవాణా పరంగా ఎలాంటి అడ్డంకులు తలెత్తకుండా ట్రాఫిక్ సజావుగా సాగేలా ముమ్మర చర్యలు చేపట్టాలని శేరిలింగంపల్లి జెడ్సి నారాయణ్ అమిత్, ఇతర సిఎంసి ఉన్నతాధికారులకు వివరించారు.

# ఉప్పల్ ఎక్స్ రోడ్స్‌లో 'సురక్షితంగా చేరుకుందాం' రహదారి భద్రత కార్యక్రమం




**ఉప్పల్, జూన్ 10 (జనంసాక్షి):**
రహదారి ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించేందుకు "సురక్షితంగా చేరుకుందాం – అరైవ్ అలైవ్" పేరుతో ప్రత్యేక రహదారి భద్రత అవగాహన కార్యక్రమాన్ని ఉప్పల్ ఎక్స్ రోడ్స్‌లో ఘనంగా నిర్వహిం చారు. పోలీసులు, జీహెచ్ఎంసీ, ఎంజేకే ట్రాఫిక్ విభాగం, ఆరోగ్య శాఖ, రవాణా శాఖ (ఆర్‌టీఏ) అధికారులు సంయుక్తంగా నిర్వహించి న ఈ కార్యక్రమంలో సుమారు 300 మందికి పైగా వాహనదారులు, విద్యార్థులు, యువత, పాదచారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.
ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించడం అత్యంత అవసరమని అధికారులు పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ వినియోగం అలవాటు చేసుకోవాలని సూచించారు. హెల్మెట్, సీటు బెల్ట్‌లు కేవలం జరిమానాలు తప్పించుకోవడానికి కాకుండా ప్రాణాలను కాపాడే రక్షణ కవచాలని వివరించారు.
అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని అధికారులు హెచ్చరించారు. ఒక్క క్షణం అజాగ్రత్త జీవితాంతం బాధకు దారితీస్తుందని, వాహనదారులు నిర్ణీత వేగ పరిమితులను పాటించాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రోడ్లపై జారుడు పరిస్థితులు ఏర్పడే అవకాశమున్నందున వాహనాల వేగాన్ని తగ్గించి, బ్రేకులు, లైట్లు, టైర్ల పరిస్థితిని పరిశీలించాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా రహదారి భద్రతపై కరపత్రాలు పంపిణీ చేసి, ట్రాఫిక్ నిబంధనలు, సురక్షిత ప్రయాణం అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. యువతలో రోడ్డు భద్రతపై బాధ్యత పెంపొందించేలా ప్రత్యేక సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది, జీహెచ్ఎంసీ అధికారులు, ఆరోగ్య శాఖ, ఆర్‌టీఏ ప్రతినిధులు, విద్యార్థులు, వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ - మీ కుటుంబం మీ కోసం వేచి ఉంది

- **వేగం కాదు... జీవితం ముఖ్యం**
- **మల్కాజ్ గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఐపీఎస్**



**హయత్ నగర్, జూన్ 10 (జనం సాక్షి) :**
హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్ – మీ కుటుంబం మీ కోసం వేచి ఉంది" రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన కార్యక్రమానికి మల్కాజ్ గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఐపీఎస్, ఎల్‌బీ నగర్ డీసీపీ బి. అనూరాధ ఐపీస్, మాజీ హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మాజీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యత, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిపి బి సుమతి మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో వాహనాల వినియోగం రోజు రోజుకీ పెరుగుతోంది. అదే సమయంలో రోడ్డు ప్రమాదాలు కూడా ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. ప్రతి రోజు అనేక కుటుంబాలు తమ ప్రియమైన వారిని రోడ్డు ప్రమాదాల్లో కోల్పోతున్నాయి. కొందరు జీవితాంతం వికలాంగులుగా మారుతున్నారు. ఈ నేపథ్యంలో "అరైవ్ అలైవ్ – మీ కుటుంబం మీ కోసం వేచి ఉంది" అనే సందేశం ప్రతి వాహనదారుడికి ఒక హెచ్చరిక మాత్రమే కాదు, జీవితం పట్ల బాధ్యతను గుర్తు చేసే పిలుపు అని అన్నారు. యువతలో బైక్ రేసులు, స్టంట్లు, సెల్ఫీల మోజు పెరుగుతోంది. సోషల్ మీడియా కోసం ప్రాణాలను పణంగా పెట్టడం ప్రమాదకరం అని యువతను హెచ్చరించి, వారికి సందేశాన్ని ఇచ్చారు.
ఎల్‌బీ నగర్ డీసీపీ బి. అనూరాధ మాట్లాడుతూ సురక్షిత ప్రయాణం కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజల ప్రాణ రక్షణలో రహదారి భద్రత అత్యంత కీలకమని, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.
ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది కేవలం పోలీస్ శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి రోడ్డు వినియోగదారుడి బాధ్యత అని అన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ ప్రతి రోడ్డు ప్రమాదం వెనుక ఒక కుటుంబం బాధ దాగి ఉంటుందని, చిన్న అజాగ్రత్త కూడా ప్రాణనష్టానికి దారితీసే అవకాశం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ "ప్రాణాలతో గమ్యానికి చేరుకోండి – మీ కుటుంబం మీ కోసం ఎదురుచూస్తోంది" అనే సందేశాన్ని జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులతో కలిసి రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా. లక్ష్మీ ప్రసన్న, అదనపు డీసీపీ కోటేశ్వరరావు, వనస్థలిపురం ఏసీపీ కాశీ రెడ్డి, హయత్‌నగర్ సీఐ నాగరాజు, టీజీఎస్‌ఆర్‌టిసి హయత్‌నగర్ డీఎం విజయ్, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, రోడ్డు ప్రమాద బాధిత కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.



# మంచినీటి సమస్యను పరిష్కరించాలని జలమండలి డీజీఎంను కలిసిన చింతల రవి కుమార్

**హయత్ నగర్, జూన్ 10 (జనం సాక్షి) :** వనస్థలిపురం డివిజన్ పరిధిలో నెలకొన్న తీవ్రమైన మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బి.ఆర్.ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుల చింతల రవి కుమార్ ఆధ్వర్యంలో జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం) నాగరాజు ను వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చింతల రవి కుమార్ మాట్లాడుతూ వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో తాగునీటి సరఫరా సక్రమంగా జరగకపోవడం, తక్కువ ఒత్తిడితో నీరు రావడం, సరఫరా సమయాలు పాటించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు నిత్యావసరమైన తాగునీటి కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాల కోసం సరఫరా చేయాల్సిన నీటి ట్యాంకర్లను కొందరు వ్యక్తులు అక్రమంగా విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు ప్రజల నుండి వస్తున్నాయని, ప్రజల దాహాన్ని ఆసరాగా చేసుకుని నీటిని వ్యాపారంగా మార్చడం అత్యంత దురదృష్టకరమైన విషయమని పేర్కొన్నారు.
వనస్థలిపురం డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో తక్షణమే పరిస్థితిని సమీక్షించి, అవసరమైన ప్రాంతాలకు అదనపు నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయడంతో పాటు తగిన ఒత్తిడితో నిరంతరాయంగా మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను కోరారు. ట్యాంకర్ల ద్వారా నీటిని అక్రమంగా విక్రయిస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొలిశెట్టి సంజయ్ కుమార్, వర్కింగ్ అధ్యక్షులు లగోని శ్రీధర్ గౌడ్, ప్రశాంతనగర్ కాలనీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస పురం కాలనీ అధ్యక్షులు దూసరి మధు గౌడ్, ఫేస్2 హుడాకాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్ రాజ్, ప్రశాంత్ నగర్ ప్రధాన కార్యదర్శి బాబురావు, గడాల రాజు, పి.వి. నరసింహారావు, మిట్ట రామ్మోహన్, శ్రీనివాసరావు, అశోక్, రవికాంత్, ప్రకాష్, విజయ్ కుమార్, నాయకులు, పార్టీ కార్యకర్తలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులు కాగితాలకే పరిమితమయ్యాయి

**పోరు దీక్షను ఉధృతం చేస్తాం : నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు**

**మహేశ్వరం,జూన్10(జనంసాక్షి):** మహేశ్వరం మండలంలోని పలు గ్రామాలల్లో ఏళ్లు గడుస్తున్న రోడ్డు నిర్మాణ పనులు కాగితాలకే పరిమితమయ్యావని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు.బుధవారం మహేశ్వరం మండలంలోని రామారావు చౌరస్తా నుంచి ఎన్టీఆర్ తండా, పోరండ్ల నుంచి సిద్దాపూర్, దుబ్బచర్ల నుంచి సుభాన్ పూర్,పలు గ్రామాలలో రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని బీజేపీ మండల అధ్యక్షుడు యాదిష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరుదీక్షలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ... 2024 లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హడావుడిగా పలు రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారన్నారు.కాని నేటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాలేదన్నారు.మండల వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను ప్రజాప్రతినిధులు,అధికారులు వెంటనే స్పందించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బస్వ పాపయ్య గౌడ్,దేవేందర్ రెడ్డి,అనంతయ్య గౌడ్,మిద్దె సుదర్శన్ రెడ్డి,కాసాని వెంకటేష్ గౌడ్, కుండే వెంకటేష్,పాండు నాయక్, దేశ్యా నాయక్, కుండే కుమార్, శ్రావణ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఒడిని మించినది ప్రభుత్వ బడి



**దుద్యాల, జూన్ 9 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుద్యాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి అమ్మ ఒడిని మించిన ప్రభుత్వ బడి అని బడి ఈడు పిల్లలందరూ ఉండవలసింది బడిలోనే కానీ పనిలో కాదు అని తెలియజేస్తూ నేటి సమాజంలో మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దగలిగే ఏకైక ఆయుధం విద్య అని ఆ విద్య ప్రతి బడి ఈడు పిల్లలకి అందాలని సూచిస్తూ నేడు ప్రభుత్వ బడులలో అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ మరియు విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు నైతికత సాంస్కృతిక మరియు ఆటలతో శారీరకద్రుడత్వాన్ని పెంపొందిస్తున్న ప్రభుత్వ బడులను మనమందరం కలసి కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైననే ఉందని సూచించారు నేటి ఆధునిక సమాజంలో ఏఐ లాంటి టెక్నాలజీ కూడా ప్రభుత్వ బడుల లో అందించడం జరుగుతుందని వివరించారు . గత విద్యా సంవత్సరం పదవ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 8 మంది ఉన్నారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుద్యాల విద్యార్థిని విద్యార్థులు మండల టాపర్ గా 557 మౌనిక రాథోడ్' ,,ద్వితీయ టాపర్గా 545 మార్కులతో రాజేష్ అత్యున్నత ఫలితాలు సాధించబడ్డాయని వివరించారు ఈ బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే రవీందర్ గౌడ్, మరియు రాములు , రమేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వద్దు, మట్టి పాత్రలే ముద్దు



**యాలాల జూన్ 10 (జనంసాక్షి) :** ప్లాస్టిక్ వద్దు, మట్టి పాత్రలే ముద్దు.. గంగాసాగర్ గ్రామసభ సంచలన నిర్ణయాలు. తీర్మానాలు పాటించాల్సిందేనని యాలాల మండల ఎంఈఓ మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గంగాసాగర్ గ్రామ పంచాయతీలో బుధవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఎంఈఓ మహిపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామాభి.వృద్ధి, పారిశుధ్యంపై 5 కీలక తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా యాలాల మండల ఎంఈఓ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం... మట్టి పాత్ర ల్లోనే వంటలు చేయాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం, కలరా, పొగలు రాకుండా చర్యలు,మురుగు నీటి నివారణకోసం గ్రామంలోకి మురుగు నీరు చేరకుండా కాలువల నిర్మాణం చేపట్టాలన్నారు. ఏరువాక పండుగ రోజు గ్రామస్తులందరూ సామూహికంగా మట్టి పాత్రల్లో వంటలు చేసి పంటలకు పూజలు చేయాలని సూచించారు. సంతానోత్పత్తికి ఆటంకం లేకుండా గ్రామ జనాభాను పెంచేలా అవగాహన కల్పించారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించి పంట మార్పిడి పద్ధతులు పాటించాలన్నారు. ఈ తీర్మానాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వర్షాకాల సన్నద్ధత, పరిశుభ్రత, తనిఖీలు, మినరల్ వాటర్ నిర్వహణ, వన మహోత్సవం, ఉపాధి హామీ ప్రత్యేక సమీక్ష గ్రామ అభివృద్ధికి ఈ సభ దోహద పడు తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ మల్లేశం, ఉపసర్పంచ్ మంజుల, కార్యదర్శి సంజీవ్ నాయక్, పిహెచ్ సీ డాక్టర్ ప్రవంతి, కానిస్టేబుల్ నరసింహులు, వార్డు సభ్యులు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రైతులకు జనములు కందులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకాలే యాదయ్య



**నవాబుపేట్ జూన్ 10 ( జనం సాక్షి) :** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతులువర్షాకాలం వస్తున్న సందర్భంగా రైతులు పంటలు పండించడానికి సిద్ధమవుతున్న సందర్భంగా మంగళవారం నవపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో జనములు, కందులు పంపిన కార్యక్రమంలో ముఖ్య అతిథు లుగా చేవెళ్ల కాంసెన్సీ ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరై రైతులకు పంపిణీ చేశారు. నవాబుపేట్ మండలానికి కందులు పది క్వింటల్లు, ఒక్క బ్యాగు నాలుగు కిలోలు మొత్తం 250 బ్యాగులు రైతు వేదికలు అందుబాటులో జనములు 187 క్వింటల్లు ఒక్క బ్యాగ్ 40 కేజీలు ఉంటుంది 250 జనము బ్యాగులు అందుబాటులో ఉన్నాయని నవాబ్పేట్ మండల వ్యవసాయ శాఖ అధికారి జ్యోతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలే యాద పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రైతులకు కావలసిన బ్యాగు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్నాయి కాబట్టి వాటిని కావాల్సిన రైతులు రైతు పాసుబుక్ ఆధార్ కార్డు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నట్లయితేఆఫీస్ కొచ్చి దరఖాస్తు చేసుకోవాలని ఆమె అన్నారు. నవాబుపేట మండల కేంద్రంలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు హాని కలగకుండా కావలసిన విత్తనాలు అందుబాటులో అతి త్వరలో వస్తున్నాయి కావున ఎలాంటి రైతులు ఇబ్బంది పడకూడదని ఆమె తెలిపారు. జనములు కావలసిన రైతులు ఒక్క బ్యాగు 3110రూపాయలు ఉంటుంది ఒక్క బ్యాగు నలభై కేజీలు అలాంటి బ్యాగులు మన మండల కేంద్రంలోని 250 జనుము బస్తాలు రైతు వేదికలు ఉన్నాయని ఆమె అన్నారు. ఒక్క బ్యాగు రెండు ఎకరా లు చొప్పున వాడుకోవచ్చని ఆమె అన్నారు, అదేవిధంగా కందులు ఉచితంగా తీసుకోవడం వలెను ఒక్క బస్తా నాలుగు కేజీలు ఉంటుందన్నారు ఒక బ్యాగు ఒక ఎకరా చొప్పున వాడుకోవాలని ఆమె తెలిపారు. రైతులు విత్తనాల గురించి ఎలాంటి ఇబ్బంది పడకూడదు తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ ఆదుకోవడానికి సిద్ధంగా ఉంది కావున గత నెల లోపల రైతులకు సరిపడే ఇతను అందుబాటు లోకి వస్తున్నాయని అందుకు ఎలాంటి ఇబ్బంది పడకుండా రైతులు అందరూ వారం రోజులు వేచి ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, డిప్యూటీ తాసిల్దార్ నవీన్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, గుడిమల్కాపురం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావు వెంకట్ రెడ్డి,నవాబుపేట స్థానిక సర్పంచ్ గాజులగూడం నరసింహ రెడ్డి, మండల సర్పంచ్ సంగం అధ్యక్షుడు మాలీష్ బలవంత్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, జగన్ రెడ్డి, శేఖర్, నవపేట్ ఉపసర్పంచ్ లక్ష్మి, మండలం మార్కెట్ కమిటీ డైరెక్టర్, కందాడ నరసింహారెడ్డి, చిట్టీపు రాజశేఖర్ రెడ్డి, మండల సీనియర్ నాయకుడు నాగిరెడ్డి, ముబారక్పూర్ రాములు, కౌకుంట్ల వెంకటేశం,వివిధ గ్రామాల రైతులు జనుములు,కందులు విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శామీర్పేట్ నూతన తహసీల్దార్ శ్రీనివాస్ను కలిసిన జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి



**శామీర్ పేట్, జూన్ (జనం సాక్షి) :** శామీర్పేట్ మండల నూతన తహసీల్దార్గా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ శ్రీనివాస్ ను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శామీర్పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి తహసీల్దార్ను శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పి బాలేష్, శామీర్పేట్ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వై శంకర్ గౌడ్,కట్ట మైసమ్మ దేవాలయం మాజీ చైర్మన్ మహేందర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సాయి బాబా,మాజీ ఉప సర్పంచ్ డి.రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిక్షపతి,యన్ హరిగోపాల్, ఆర్ శ్రీనివాస్ యాదవ్,యస్ ఆనంద్,సి దుర్గయ్య, వి నర్సింహా రెడ్డి, విష్ణు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె రమేశ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ సిహెచ్ శ్రీనివాస్, జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,మరియు కాంగ్రెస్ నాయకు లు కలిసి కట్ట మైసమ్మ ఆలయంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ భూమి రెడ్డి,సభ్యులు రమేశ్,నాగరాజు తదితరులు తహసీల్దార్తో పాటు హాజరైన నాయకులను ఘనంగా సన్మానించారు.



## గనులు, ఖనిజాల వేలం నిర్వహణ ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా స్థాయి ప్రీ-ఆక్షన్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్, జూన్ 10,(జనంసాక్షి):** జిల్లాలో గనులు మరియు ఖనిజాల వేలం ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. గనులు మరియు ఖనిజాల వేలం నిర్వహణకు సంబంధించి జిల్లా స్థాయి ప్రీ-ఆక్షన్ కమిటీ సమావేశాన్ని బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గుర్తించిన గనులు, ఖనిజ వనరుల వేలానికి సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించారు. వేలానికి ప్రతిపాదించిన ప్రాంతాల వివరాలు, భౌగోళిక సమాచారం, రిజర్వ్ ధరల నిర్ణయం, వేలం షెడ్యూల్, నిబంధనలు, పర్యావరణ అనుమతులు, భద్రతా చర్యలు తదితర పరిపాలనా అంశాలను పరిశీలించారు. గనుల వేలం ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలు, చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తూ పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. అలాగే ప్రభుత్వానికి గరిష్ట ఆదాయం సమకూరేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని మోమిన్పేట్, బంట్వారం, నవాబ్పేట్, పూడూర్, బొంరాస్పేట్ మండలాల్లో మైనింగ్కు సంబంధించిన స్థలాలను త్వరితగతిన సర్వే చేసి నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, డీఆర్వో అనిత, రెవెన్యూ అధికారి వాసు చంద్ర, అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వే) వెంకటరమణ, గ్రౌండ్ వాటర్ శాఖ అధికారి రవి, గనులు మరియు భూగర్భ శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, తహసీల్దార్లు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు



**బొంరాస్ పేట, జూన్ 10 (జనం సాక్షి):** బొంరాస్పేట మండల వ్యాప్తంగా ఈనెల 4న ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు బుధవారం ముగిశాయి. చివరి రోజు ఏర్పుమల్ల, తుంకిమెట్ల, పాలబాయితండా, లోతు కుంటతండా, లింగంపల్లి, బొట్లవని తాండ, బురాన్ పూర్, బాపన్ చెరువు తండా, ఎనిమిదితాండ గ్రామాల సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రత్యేక అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభకు ప్రత్యేక అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### నేరాలు, ఘోరాలను చిత్రీకరించడంలో

# సీసీ కెమెరాలు ఎంతో అవసరం



**మొయినాబాద్, జూన్10, జనంసాక్షి:** నేరాలను, ఘోరాలను చిత్రీకరించడంలో మూడవ కన్ను అయిన సీసీ కెమెరాలు ప్రతి గ్రామంలో ఎంతో అవసరమని మొయినాబాద్ సీఐ మల్లికార్జునరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎత్మర్పల్లి గ్రామంలో మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ చింతకింది ప్రవీణ్ రెడ్డి సొంత నిధులతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మొయినాబాద్ సీఐ మల్లికార్జునరెడి పాల్గొని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దేశ, ప్రపంచ వ్యాప్తంగా సీసీ కెమెరాలు మూడవ కన్నుగా పని చేస్తున్నాయన్నారు. నిజనిజాలను చిత్రీకరిస్తు జరిగిన నేరాలు, ఘోరాలను చూపించడంలో సీసీ కెమెరాల ప్రాధాన్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరు వారి వారి ఇళ్లు, షావులు, చౌరస్తాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే జరిగిన నేరాలను ఎప్పటికప్పుడు పసిగట్టవచ్చునన్నారు. గ్రామాలలో తెలియని కొత్త మనుషులు తిరుగుతూ ప్రజలను వారిని మోసం చేయడానికి తిరుగుతున్నప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. యువత చెడు అలవాట్లకు వెళ్లకుండా మంచి దారిని ఎంచుకోని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. మంచి ఆలోచనలతో ముందుకు వెళ్లినప్పుడే ప్రశాంతత, భద్రత నెలకొంటుందని తెలిపారు. శాంతిభద్రతలో ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు బుర్ర రాజేష్, రాంరెడ్డి, వెంకటయ్య, జ్యోతి, రజిత, ప్రత్యేక అధికారి భూపాల్ పాల్గొన్నారు.

# జూన్ నెలాఖరులోగా పిఆర్సి నివేదిక ప్రకటించాల్సిందే

- ప్రభుత్వ పాఠశాలలను కుదించాలనే ఆలోచనను విరమించుకోవాలి
- అధికారంలోకి రాకముందు ఇచ్చిన ఓపియస్ హామి నిలబెట్టుకోవాలి
- టియస్యుటిఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్ డిమాండ్




**నవాబుపేట్ జూన్ 10( జనం సాక్షి) :** జూన్ 2 లోపు ఇస్తామన్న పిఆర్సీ నివేదిక ఇంకా విడుదల కాలేదని, కనీసం జూన్ నెలాఖరులోపు పిఆర్సి నివేదిక తెప్పించుకొని పిఆర్సి ప్రకటించకపోతే జూలైలో పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్యుటిఎఫ్) వికారాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం లో డిమాండ్ బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు సి హెచ్ వెంకట్ రత్నం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం నియమించిన రెండో పి ఆర్ సి 35 నెలలు గడిచినప్పటికీ నివేదిక సమర్పణ కాలేదు. జూన్ నెలాఖరులోగా నివేదిక తెప్పించుకొని మెరుగైన ఫిట్మెంట్ తో పిఆర్సి ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాత్సారం చేస్తే జులై నెలలో టియస్యుటిఎఫ్ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. గతంలో హామీ ఇచ్చి మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని అన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక ప్రైవేటు ఛానల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 27 వేల పాఠశాల నుంచి 4 వేల పాఠశాలలకు కుదించాలని నిర్ణయం సరైంది కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించి ప్రభుత్వ బడులపై ప్రజలకు నమ్మకం కలిగించి ప్రభుత్వ బడులను కాపాడాలన్నారు. జిల్లా ఇంచార్జి వెంకతప్ప మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డీఏ లను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు సబ్జెక్టుల వారీగా స్పెషల్ టెట్ నిర్వహించాలని, క్వాలిఫై మార్క్స్ తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఇచ్చిన మెమో నెం. 57 ప్రకారం 2004 సెప్టెంబరకు ముందు నియామకం అయిన డియస్సీ 2003 ఉపాధ్యాయులకు వెంటనే పాత పెన్షన్ విధానం అమలు ఉత్తర్వులు ఇవ్వాలని అన్నారు. ఆగస్టు నెలలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలి. బిసి మరియు ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాలలో టైం టేబుల్ మార్చాలి. కమిటీ సమావేశాల సందర్భంగా పలు అంశాలపై తీర్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ .రాములు ఉపాధ్యక్షులు బి నర్సింలు, జమున, కార్యదర్శులు నీలమ్మ, బాబురావు, కృష్ణవేణి, సలీం ,రత్నం, మల్లేష్, వెంకటయ్య, ముత్యప్ప, ఎఫ్ నర్సింలు, శివరాజ్, వెన్నెల్ల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## తొండపల్లి వద్ద బైక్ స్కిడ్.. వ్యాపారి మృతి



**శంషాబాద్, జూన్10 (జనంసాక్షి) :** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్‌హెచ్-44పై తొండుపల్లి కొత్త బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువ వ్యాపారి మృతి చెందాడు. పోలీసుల వివరాలు ప్రకారం హైదరాబాద్ బర్కాస్‌కు చెందిన మహ్మద్ ఇస్రార్ అహ్మద్ ఖాన్ (38) తన ఆర్-15 బైక్‌పై కొత్తూరు నుంచి శంషాబాద్ వస్తుండగా బైక్ అదుపుతప్పి స్కిడ్ అయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి బంధువు ఫిర్యాదు మేరకు శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బదిలీపై వెళ్లిన డాక్టర్ గోపాల్‌కు ఘన సన్మానం



**బషీరాబాద్, జూన్ 10 జనం సాక్షి :** బషీరాబాద్ మండల పరిధిలోని నవలగా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్య ఆరోగ్య అధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ గోపాల్ బదిలీపై వెళ్లడంతో ఆసుపత్రి ఆరోగ్య సిబ్బంది వీడుకోలు సమావేశం నిర్వహించి, డాక్టర్ గోపాల్ కు పూలమాలలతో, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు.

## మోదీ 4399 రోజుల పాలనకు ప్రత్యేక పూజలు



**రాజేంద్రనగర్,జూన్10(జనం సాక్షి) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 4399 రోజుల విజయవంతమైన పాలన పూర్తి చేసిన సందర్భంగా బుధవారం సన్‌సిటీ గణేష్ ఆలయంలో బీజేపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు నిరుడు శేఖర్ ముదిరాజ్, బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు మహేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు నరేష్ యాదవ్, సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, స్వర్ణలత భీమార్జున రెడ్డి, సుంకర మౌనిక, శ్రీనివాస్, వెంకటేష్, హర్షవర్ధన్ రెడ్డి, భగవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ ఆయురారోగ్యాలతో దేశానికి మరిన్ని సంవత్సరాలు సేవ చేయాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

**మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో :** ప్రధానమంత్రి 12 సంవత్సరాల పాలన పూర్తి చేసిన సందర్భంగా మైలార్దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ ఇండియా, జాతీయ భద్రత, మహిళా సాధికారత, రైతు సంక్షేమం వంటి రంగాల్లో దేశం విశేష అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోగు రవి, అడికె రాజు, అడికె మహేందర్, బల్ల శ్రీనివాస్ యాదవ్, గూడూరి అంజి, వల్లూరి శ్రీనివాస్, జేఎం శ్రీనివాస్, నిఖిల్, జే వినయ్, రాఘవేంద్ర రెడ్డి, వినయ్ రెడ్డి, చరణ్ పాల్గొన్నారు.



# మోదీ 12 ఏళ్ల నాయకత్వానికి కృతజ్ఞతగా ప్రత్యేక పూజలు



**రాజేంద్రనగర్,జూన్10(జనంసాక్షి) :** రాజేంద్రనగర్ డివిజన్ భాజపా ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం సాధించిన అభివృద్ధి, సంక్షేమం, అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రతిష్ఠ పెరిగిన నేపథ్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రేమవతిపేట గ్రామంలోని శ్రీ శ్రీ పాండురంగ శివ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంతో వరుసగా 12 సంవత్సరాలుగా దేశ ప్రధానమంత్రిగా సేవలందిస్తున్న నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై మరింత బలమైన దేశంగా ఎదిగిందన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేసిందని పేర్కొన్నారు. అలాగే దేశ మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్వచ్ఛ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాల ద్వారా దేశ ప్రగతికి కొత్త దిశ నిర్దేశించారని కొనియాడారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని పెంచడంతో పాటు ప్రపంచ దేశాల మధ్య భారత్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన నాయకుడు మోదీ అని అన్నారు. మోదీ మరిన్ని సంవత్సరాలు దేశానికి సేవలందించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గోల్కొండ జిల్లా ఇంచార్జ్ వై. శ్రీధర్, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, మైలార్‌దేవ్‌పల్లి అధ్యక్షుడు వినయ్ రెడ్డి, సోల్కర్ రెడ్డి, కోరిని సదానంద్, డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, సరిత రెడ్డి, వేణుగోపాల్, భవానీ దాస్, ఈశ్వర్, మురళీమోహన్, నారతం రెడ్డి, ఆగపల్లి నరసింహ, యాదగిరి యాదవ్, రఘు ముదిరాజ్, శశికాంత్, రూపేష్ శుక్లా, యాదయ్య, మధుసూదన్ రెడ్డి, నరసింహ, రాజిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



**అత్తాపూర్‌లో.. :** భారత ప్రధానమంత్రి గత 12 సంవత్సరాలుగా దేశానికి అందిస్తున్న సేవలకు కృతజ్ఞతగా హైదర్‌గూడా డివిజన్‌లో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పోచమ్మ దేవాలయంలో హారతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, ఆర్థిక పురోగతి, ప్రజా సంక్షేమం మరియు అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు సాధించిందని పేర్కొన్నారు. మోదీ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవిస్తూ దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తూ భగవంతుడిని ప్రార్థించారు. అలాగే దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం, శాంతి సౌభాగ్యాలు భారతదేశ ప్రగతి కోసం ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సుల్గే వెంకటేశ్, నారగూడం మల్లారెడ్డి, సాబాద విజయ్ కుమార్, పసుపుల సందీప్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల నిధుల గల్లంతు ఆరోపణలు

### పాలమాకులలో ఉద్రిక్తత

**శంషాబాద్, జూన్ 10 (జనంసాక్షి) :** శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు చెందిన నిధుల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. సంఘాల సభ్యులు తమ పొదుపు సొమ్ము బ్యాంకులో జమ కాకుండా దుర్వినియోగమైందని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. గ్రామంలోని 21 మహిళా సంఘాలకు చెందిన సభ్యులు, తమ సంఘాల పేరుతో సేకరించిన నిధులు బ్యాంకు ఖాతాల్లో జమ కాలేదని, ఈ విషయంలో వీవోఏ మమత బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని గతంలోనే గ్రామ సర్పంచ్ కోటేష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా, సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు మహిళలు తెలిపారు. అయితే ఆశించిన పరిష్కారం లభించకపోవడంతో మళ్లీ సర్పంచ్‌ను కలిసి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వీవోఏ కుటుంబ సభ్యులతో జరిగిన చర్చల్లో డబ్బుల వ్యవహారంపై స్పష్టత రాకపోవడంతో మహిళల్లో అసంతృప్తి నెలకొంది. అలాగే సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోయిందని వారు ఆరోపించారు. దీంతో ఆగ్రహించిన మహిళా సంఘాల సభ్యులు పాలమాకుల సమీప జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఆందోళన కారణంగా కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న శంషాబాద్ రూరల్ సీఐ నరేందర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని మహిళలతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దారు. బాధిత మహిళలు తమ కష్టార్జిత పొదుపు సొమ్ము సుమారు రూ. 1.56 కోట్లు గల్లంతైనట్లు ఆరోపిస్తూ పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని సీఐ హామీ ఇవ్వడంతో మహిళలు తమ ఆందోళనను విరమించారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారగా, మహిళా సంఘాల నిధుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# ఉప్పల్ సమస్యలపై సీఎం మౌనం.. బీజేపీ ప్రజా పోరు దీక్ష




**ఉప్పల్, జూన్ 10 (జనంసాక్షి):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసినప్పటికీ, ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రధాన సమస్యలపై ఎలాంటి హామీ ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "ప్రజల కోసం – ప్రగతి కోసం" పేరుతో ప్రజా పోరు దీక్ష నిర్వహించారు. ఉప్పల్ రింగ్ రోడ్డులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ముఖ్యమంత్రి పర్యటనతో ఉప్పల్ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ అవి నెరవేరలేదని విమర్శించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు, జూనియర్ కళాశాల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, ఉప్పల్ భాగాయత్ భూ యజమానుల సమస్యల పరిష్కారం, ఉప్పల్ బస్ టెర్మినల్ నిర్మాణం వంటి కీలక అంశాలపై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని పలు బస్తీలు, కాలనీల్లో డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నప్పటికీ వాటి పరిష్కారానికి నిధులు కేటాయించలేదన్నారు. కొత్తగా అభివృద్ధి చెందుతున్న కాలనీల్లో మంచినీటి సరఫరా సమస్య రోజురోజుకూ పెరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అంతర్గత రహదారుల అభివృద్ధికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. అదేవిధంగా చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు అప్రోచ్ రోడ్డు నిర్మాణం ఇప్పటికీ పూర్తి కాకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనుల కంటే ప్రచార కార్యక్రమాలకే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. ఉప్పల్ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుందని, ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఉద్యమాలు చేపడుతూనే ఉంటామని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ స్పష్టం చేశారు.

# కెఎం పాండు మెమోరియల్ విద్యార్థులు మట్టిలోని మాణిక్యాలు ఘనమైన ఫలితాలు

### ప్రభుత్వ కళాశాలలకు దిక్సూచిగా కె.ఎం.పాండు మెమోరియల్ గవర్నమెంట్ వోకేషనల్ జూనియర్ కాలేజ్



**నిజాంపేట్ జూన్ 10(జనంసాక్షి) :** పేదరికంలో జీవిస్తున్నా తమ పిల్లలు మాత్రం ఉన్నత చదువులు చదవాలని ఆలోచించే తల్లిదండ్రులు అప్పు చేసి మరి ఫీజులను చెల్లిస్తూ చదివిస్తుంటే, మరికొందరు తల్లిదండ్రులు మాత్రం తమకు ఉన్నత దాంట్లో పిల్లలను చదివించి ప్రయోజకులను చేయాలనుకుంటారు మరి కొంతమంది. ఇలాంటి వారికే వరప్రదాయనిగా మారింది కెఎం. పాండు మెమోరియల్ గవర్నమెంట్ ఒకేషనల్ జూనియర్ కళాశాల. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పేద విద్యార్థులకు ఉన్నతమైన వృత్తి విద్యను అందించాలనే లక్ష్యంతో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎల్పి విప్ కేపీ.వివేకానంద్ తన సొంత నిధులతో తండ్రి జ్ఞాపకార్థం కళాశాల నిర్మించారు.

**విద్యార్థులకు ఎమ్మెల్యే సత్కారం**

ఉత్తమ ఫలితాలతో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన విద్యార్థులను బుధవారం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద శాలువాలతో సత్కరించారు. బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ. విద్యాభ్యాసం ద్వారానే మనలోని అజ్ఞానాన్ని రూపుమాపవచ్చని నమ్మే మా నాన్న కె. ఎం.పాండు సంకల్పానికి నిదర్శనంగా ప్రతి నిరుపేద విద్యార్థులకు ఉపాధి కల్పనతో కూడిన ఉన్నత విద్యను అందించాలనే ధ్యేయంతో ఏర్పాటు చేసిన ఈ వోకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు ఇదేవిధంగా ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్తును రూపొందించుకోవాలని ఆశీర్వదించారు. రానున్న రోజుల్లో నిరుపేద విద్యార్థులకు ఉపాధిని కల్పించే మరిన్ని కోర్సులను ప్రారంభించడంలో కళాశాల ప్రిన్సిపల్ లకు నా సహాయ సహకారాలు ఉంటాయన్నారు. విద్యార్థుల ప్రవేశాలకు అనుగుణంగా అదనపు తరగతి గదులను నిర్మింప చేస్తామని, సుదూర ప్రాంతాల నుండి విద్యాభ్యాసం కోసం పాఠశాలకు వచ్చే కళాశాల సిబ్బంది, విద్యార్థుల కోసం బస్టాప్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కేఎం.పాండు గవర్నమెంట్ వోకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ మైమూన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగేందర్, కళాశాల సిబ్బంది, వెలుగు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఫౌండర్ నారాయణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి సేవించిన వ్యక్తిని అరెస్టు చేసిన చేవెళ్ల పోలీసులు



**చేవెళ్ల, జూన్ 10 (జనంసాక్షి)** గంజాయిని సేవిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన ఈ సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కందవాడ గ్రామం పరిధిలో ఉన్న ఓ ప్రైవేట్ కంపెనీలో చోటు చేసుకుంది. పోలీస్లు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. చేవెళ్ల మండల పరిధిలోని కందవాడ గ్రామం పరిధిలో ఉన్న టైర్స్ కంపెనీలో ఒడిశా రాష్ట్రానికి చెందిన కార్మికుడు ఉమాకాంత్ (24) పని చేస్తున్నాడు. అయితే ఇతను గం జాయి సేవిస్తున్నాట్లు పోలీస్లకు సమారం రావడంతో ఈగల్ టీం ఆద్వర్యంలో కంపెనీలు తనిఖీలు నిర్వహించారు. దీంతో ఉమాకాంత్ ను అదుపులోకి తీసుకోగా అతని వద్ద 0-94 గ్రాముల గంజాయి, 3.93 గ్రాముల అనుమానాస్వద మాదక పదార్థం లభ్యమయ్యాయి. వెంటనే వాటిని స్వాదీనం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై చేవెళ్ల పోలీస్ స్టేషన్లో ఎడిపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ లు స్పష్టం చేశారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# యువకుడి మెడలోంచి బంగారు గొలుసు అపహరణ

**మల్కాజిగిరి జూన్ 10 (జనంసాక్షి) :** సాధారణంగా మహిళలనే లక్ష్యంగా చేసుకునే చైన్ స్నాచర్లు ఇప్పుడు రూటు మార్చారు. మగవారి మెడలోని బంగారు గొలుసులను కూడా లాక్కెళ్తూ కలకలం సృష్టిస్తున్నారు. తాజాగా నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటువంటి ఘటనే ఒకటి చోటుచేసుకుంది. జవహర్‌నగర్ లోని బాలాజీ నగర్‌కు చెందిన ఓంకార్ నఫరాజు కనరాజ్ (27) సైనిక్‌పురిలో ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం కనరాజ్ తన ద్విచక్ర వాహనాన్ని స్థానిక తాజా రెస్టారెంట్ వద్ద పార్క్ చేశాడు. అక్కడ నుంచి ఫోన్ మాట్లాడుకుంటూ నడుచు కుంటూ తన కార్యాలయానికి వెళ్తున్నాడు. సరిగ్గా అదే సమయంలో ఒకే ద్విచక్ర వాహనంపై ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు అక్కడికి వచ్చారు. బైక్ నడుపుతున్న వ్యక్తి హెల్మెట్ ధరించి ఉండగా, వెనుక కూర్చున్న మరో వ్యక్తి ఒక్కసారిగా కనరాజ్ మెడలోని సుమారు 18 గ్రాముల బంగారు గొలుసును లాక్కున్నారు. బాధితుడు తేరుకునే లోపే దుండగులు ఇద్దరూ బైక్‌పై వేగంగా పారిపోయారు. బాధితుడు కనరాజ్ నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ సందీప్ కుమార్ తెలిపారు. ఘటనా స్థలంలోని సిసిటివి ఫుటేజీలను పరిశీలిస్తున్నామని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఆయన పేర్కొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**కేశంపేట (జనంసాక్షి):** మండల పరిధిలోని వేముల నర్వ గ్రామానికి చెందిన కంది కంటి జంగమ్మ మృతి చెందింది. విషయాన్ని తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులకు 5 వేల, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ తరపున అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లెమోని సువర్ణ నర్సింలు, ఉప సర్పంచ్ రమేష్ నాయక్, మాజీ సర్పంచ్ మంజుల మల్లేష్, నాయకులు చిర్ర శ్రీను, సరికొండ రమేష్, బోడ కృష్ణయ్య పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సహకరించాలి

### సర్పంచ్ వెంకటేష్ మహారాజ్



**బషీరాబాద్, జూన్ 10 (జనంసాక్షి) :** గ్రామాభివృద్ధికి గ్రామ ప్రజలు అందరూ సహకరించాలని సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ కోరారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ అధ్యక్షతన గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి సంపత్ కుమార్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న రహదారుల నిర్మాణానికి ప్రతి ఒకరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అబ్దుల్ రజాక్, కార్యదర్శి బాలకృష్ణ, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య సమాజం : చేవెళ్ల తహసిల్దార్ బి.కృష్ణయ్య



**చేవెళ్ల, జూన్ 10 (జనంసాక్షి) :** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య సమాజం ఏర్పడుతుందని చేవెళ్ల తహసిల్దార్ బి.కృష్ణయ్య అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలోని గ్రామ సర్పంచ్ పామేన రాములు ఆధ్వర్యంలో తడి చెత్త పొడి చెత్త అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా చేవెళ్ల తహసిల్దార్ బి.కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బి. కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లోనూ చెత్తను గుట్టలుగా పారేయకుండా, తడి చెత్తను, పొడి చెత్తను విడివిడిగా సేకరించడం ద్వారానే గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోగలమని తెలిపారు. ప్రజా పాలన-ప్రణాళికలో 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పారిశుధ్యానికి ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రజలు తమ ఇళ్లలోనే తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించా లని సూచించారు. గ్రామాల్లోని ప్రజలకు అంటువ్యాధులు దరిచేరకుండా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

### సర్పంచ్ కె.చప్లి భాస్కర్ నాయక్



**కేశంపేట జూన్ 10 (జనం సాక్షి) :** వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సర్పంచ్ కె.చప్లి భాస్కర్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని పుట్టోని గూడ గ్రామంలో సర్పంచ్ చప్లి అధ్యక్షతన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అధికారులు ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. గ్రామసభలో ఘన పదార్థాల నిర్వహణ, వర్షాకాల సన్నద్ధత, మంచినీటి నిర్వహణ, జల సంరక్షణ, హరితహారం, ఎస్ ఐ ఆర్ పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటిస్తూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామంలో చెత్తను ప్రతి ఇంటి నుండి తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు, ప్రత్యేక వ్యర్థాలుగా విభజించి గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు అందజేయాలన్నారు. గ్రామ ప్రగతిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం గ్రామం నుండి షాద్ నగర్ పట్టణానికి కళాశాలలకు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సు సౌకర్యాన్ని కల్పించాలని గ్రామ విద్యార్థులు సర్పంచ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కవిత, పంచాయతీ కార్యదర్శి సందీప్, ఉప సర్పంచ్ వేముల రాజు, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# కుసుమ సముద్రం గ్రామంలో గ్రామసభ విజయవంతం

### గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి సర్పంచ్ గాందే ప్రవీణ్ కుమార్

**కుల్కచర్ల, జూన్ 10 (జనం సాక్షి):** మండల పరిధిలోని కుసుమ సముద్రం, ఇప్పాయిపల్లి, తిరుమలాపూర్, చెరువు ముందలి తండా ( కె ), లాల్ సింగ్ తండా, రాంనగర్, చాపల గూడెం గ్రామాల్లో సర్పంచులు అధ్యక్షతన 99 రోజుల ప్రజాపాలన ప్రణాళిక చివరి రోజు భాగంగా గ్రామసభలు విజయవంతంగా జరిగాయి. ముఖ్యంగా కుసుమ సముద్రం సర్పంచ్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహణ చేపట్టి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్స్ తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, ఉప తహసిల్దార్ చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ ఏఈ మణికుమార్, ఎంఈఓ హబీబ్ అహ్మద్, ఎంపీఓ శ్రీకాంత్, అభిలాష్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు, ఈ సందర్భంగా కుసుమ సముద్రం సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు సహకరిస్తే నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సమస్యలు పరిష్కరిస్తాం

### హౌసింగ్ కార్పొరేషన్ ఎండి, కలెక్టర్‌తో కలిసి డబుల్ బెడ్ రూమ్ సముదాయాలలో పర్యటన



**నిజాంపేట్ జూన్ 10 (జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ సర్కిల్ 59 పరిధి లోని డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయాలలో తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండి విపి గౌతమ్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి బౌరంపేట్ ,గండి మైసమ్మ, బౌరంపేట్ దుండిగల్ డబుల్ బెడ్ రూంలో ఇళ్లను బుధవారం పర్యటించారు. ముఖ్యంగా లబ్దిదారులకు అందజేసినప్పటినుండి ఇప్పటివరకు నివసిస్తున్న ప్రజలకు మౌలిక వసతులపై, ముఖ్యంగా త్రాగునీరు, డ్రైనేజీ సమస్య ,లిఫ్ట్ మెయింటెనెన్స్ ,రిజిస్ట్రేషన్, సంబంధిత సమస్యలపై స్థానిక లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ లబ్దిదారుల సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని, త్వరలో పరిష్కరిస్తామని లబ్దిదారులకు హామీ తెలిపారు. ఇటీవల ఇళ్ల, విక్రయాలు, కేటాయింపులపై అనేక అవకతవక జరుగుతున్నట్లు అనేక ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో వాటిపై ప్రజలు ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువచ్చి ప్రజలు తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు మున్సిపల్ రెవెన్యూ అధికారులు డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయాల ప్రజలు పాల్గొన్నారు.



**హయత్‌నగర్, జూన్ 10 (జనంసాక్షి) :** మన్సూరాబాద్ డివిజన్‌లోని కాస్మోపాలిటన్ కాలనీ గ్రౌండ్‌లో భారతీయ యోగా సంస్థాన్ వారు నిర్వహించిన మోటాప రోగ్ నివారణ (స్థూలకాయం నివారణ) శిబిరానికి జీహెచ్ఎంసి మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై, యోగా సాధనలో పాల్గొని ప్రారంభించారు.

# కాలనీ వాసుల పోరాటం ఫలితం.. శ్రీ చైతన్య కాలేజీ సీజ్



**ఉప్పల్ / హబ్సీగూడ, జూన్ 10 ( జనంసాక్షి) :** హబ్సీగూడ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన శ్రీ చైతన్య కాలేజీపై అధికారులు చర్యలు చేపట్టారు. కాలనీ వాసులు గత నాలుగు రోజులుగా నిర్వహించిన నిరసనలు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకుల జోక్యంతో స్పందించిన ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు బుధవారం కాలేజీని సీజ్ చేసి యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. కాకతీయ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కాలేజీ వల్ల స్థానికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపిస్తూ కాలనీ వాసులు కాలేజీ ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కాలేజీని వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తూ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు హబ్సీగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి కాలనీ వాసులకు సంఘీభావం ప్రకటించి నిరసనలో పాల్గొన్నారు. అనంతరం ఇంటర్మీడియట్ బోర్డు అధికారులతో మాట్లాడి సమస్య తీవ్రతను వివరించినట్లు తెలిపారు. దీంతో స్పందించిన అధికారులు బుధవారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకుని కాలనీ వాసులతో మాట్లాడారు. విచారణ అనంతరం అవసరమైన అనుమతులు లేకుండానే కాలేజీ నిర్వహిస్తున్నట్లు గుర్తించి శ్రీ చైతన్య కాలేజీని సీజ్ చేసి యాజమాన్యానికి నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఇంటర్మీడియట్ బోర్డు, విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా నిరసనల సమయంలో కాలేజీ యాజమాన్యం కాలనీ వాసులను బెదిరించేందుకు ప్రయత్నించిందని, అక్రమ కేసులు నమోదు చేయించే ప్రయత్నాలు చేసిందని స్థానికులు ఆరోపించారు. ఈ చర్యలను కాంగ్రెస్ నాయకుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ఖండించారు. ఈ కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ అధ్యక్షుడు గన్నారం విజయ్ కుమార్, జనరల్ సెక్రటరీ ధర్మా నాయక్, రామాలయం చైర్మన్ చింతల బాబురావు, ధర్మకర్తలు రమాకాంత్ రెడ్డి, విపిన్ అగర్వాల్, నాయకులు గుండు రాజన్న, వాసు నాయక్, కాకతీయ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ కాలనీ డ్రైనేజీ సమస్యపై అధికారుల తక్షణ స్పందన



**ఉప్పల్, జూన్ 10 (జనం సాక్షి):** బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీ 6వ లేన్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యపై స్థానికుల ఫిర్యాదులకు స్పందించిన అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు. కాలనీలో డ్రైనేజీ లైన్‌లో అడ్డంకులు ఏర్పడటంతో పాటు అవుట్‌లెట్ సామర్థ్యం తక్కువగా ఉండటంతో మురుగు నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను కాంగ్రెస్ నాయకుడు, సామాజిక కార్యకర్త ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ప్రత్యక్షంగా పరిశీలించి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన పరమేశ్వర్ రెడ్డి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అత్యవసర చర్యలు చేపట్టాలని సూచించారు. దీంతో హైదరాబాద్ మహానగర తాగునీటి సరఫరా మరియు మురుగునీటి పారుదల మండలి (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) మేనేజర్‌తో పాటు సిబ్బంది సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్య వివరాలు తెలుసుకున్నారు. డ్రైనేజీ లైన్లను శుభ్రపరచడం, మ్యాన్‌హోల్స్‌లో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించడం, దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్‌కు మరమ్మతులు చేపట్టాలని నిర్వహణ సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కొత్త డ్రైనేజీ లైన్ ఏర్పాటుపై ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి స్పందించిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు వేగంగా స్పందించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ప్రజలతో కలిసి నిరంతరం ఫాలోఅప్ చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యపై తక్షణ స్పందన చూపిన కాంగ్రెస్ నాయకత్వానికి, హైదరాబాద్ మహానగర తాగునీటి సరఫరా మరియు మురుగునీటి పారుదల మండలి (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) అధికారులకు శ్రీనగర్ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

### చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య




**చేవెళ్ళ, జూన్ 10 (జనంసాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కరించడంలో ప్రజా ప్రతినిధులందరు భాగస్వాములు కావాలని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య తెలిపారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయం వద్ద వార్డుల అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణ, మొక్కలు పెంపకంపై ప్రత్యేకంగాదృష్టిసారించాలన్నారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. వర్షాకాల సన్నద్ధత, సురక్షిత తాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ మన సంరక్షణ, మొక్కల పెంపకం ద్వారా వన మహోత్సవం విజయవంతం చేయాలని అన్నారు. గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని గ్రామాభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సమతావెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రామ లుగౌడ్, కమిషనర్ బి.యాదగిరి, కౌన్సిలర్లు బండారి శైలజాఆగి రెడ్డి, కళ్యాణి యాదగిరి, మాధవియాది రెడ్డి, సుచితా బల్వంత్ రెడ్డి, దావాల్గారి గోపాల్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, క్రిష్ణా నాయక్, తాళ్ళపల్లి నర్సింలు, నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

- హర్షవర్ధన్ మలేషియాలో జరిగే పోటీల్లో స్వర్ణ పతకం సాధించాలి
- ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు జూన్ 10(జనంసాక్షి) :** క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు నియోజకవర్గంలోని పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామానికి చెందిన జాతీయ సెయిలింగ్ క్రీడాకారుడు ఎర్రా హర్షవర్ధన్ ఈ నెల 24వ తేదీ నుండి మలేషియాలోని లంకావిలో నిర్వహించనున్న అంతర్జాతీయ సెయిలింగ్ పోటీలకు ఎంపికయ్యాడు,అయితే హర్షవర్ధన్ బెంగళూరులోని ఆర్మీ బాయ్స్ స్పోర్ట్స్ కంపెనీకి 9వ తరగతిలోనే ఎంపికై అక్కడే ఉంటూ గత ఐదు సంవత్సరాలుగా సెయిలింగ్ క్రీడలో కోచింగ్ తీసుకుంటూ జాతీయ స్థాయిలో అనేక పథకాలు సాధించి ఇండియన్ సెయిలింగ్ అథ్లెట్ గా నిలిచాడు. అయితే అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడానికి తండ్రి ఎర్రా చిన్న ఎల్లప్ప(యేసు) రైతు కావడంతో ఆర్థిక భారంతో పోటీల్లో పాల్గొనేందుకు ఇబ్బంది పడుతున్న సంగతి గాజీపూర్ గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దల ద్వారా తెలుసుకున్న ఆర్బిఓఎల్ సంస్థ సీఈఓ ఎర్రా హర్షవర్ధన్‌లోని ప్రతిభను గుర్తించి అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడానికి అవసరమైన లక్షా యాభై వేల(1,50,000) రూపాయలు చెక్కు రూపంలో ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హర్షవర్ధన్ మలేషియాలో జరిగే పోటీల్లో స్వర్ణ పతకం సాధించి గాజీపూర్ గ్రామంతో పాటు తాండూర్ ప్రాంతానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాజీపూర్ సర్పంచ్ లాల్‌రెడ్డి, విద్యావేత్త పర్యాద రామకృష్ణ,గ్రామ పెద్దలు ప్రకాష్ రెడ్డి, నసీర్, నర్సిములు,లాలప్ప మరియు భద్రేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్,తాండూరు 19వ వార్డు కౌన్సిలర్ జుంటిపల్లి వెంకట్, కాంగ్రెస్ నాయకులు రాజు గౌడ్ ,సందీప్ రెడ్డి పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి పర్యటన సాకుతో మహిళా నాయకురాలి అక్రమ అరెస్ట్

### యాచారం పోలీసుల తీరుపై కవుల సరస్వతి ఆగ్రహం



యాచారం, జూన్ 10(జనం సాక్షి) ముఖ్యమంత్రి పర్యటన ఉందనే నెపంతో యాచారం పోలీసులు ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా తనను చట్టవిరుద్ధంగా అరెస్ట్ చేసి, తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని కవుల సరస్వతి ఆరోపించారు. ఈ రోజు ఉదయం 9 గంటలకు ఆమె తన సోదరి, వృద్ధురాలైన తల్లితో కలిసి నందివనపర్తి లోని తమ నివాసం నుండి హైదరాబాద్‌కు బయలుదేరుతుండగా యాచారం పోలీసులు వచ్చి ప్రివెంటివ్ అరెస్ట్ చేస్తున్నట్లు ప్రకటించారు. నోటీసు లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించగా యాచారం సీఐ నందీశ్వర్ దురుసుగా ప్రవర్తిస్తూ, స్టేషన్‌కు రాకపోతే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తానని బెదిరించారు. తల్లి కంగారు పడుతుందని చెప్పినా వినకుండా క్యాబ్ డ్రైవర్‌ను దించేసి, కారులో కానిస్టేబుల్‌ను ఎక్కించి బలవంతంగా స్టేషన్‌కు తరలించారని, మధ్యలో తన మొబైల్ ఫోన్‌ను కూడా లాక్కున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ అక్రమ అరెస్ట్ సమాచారం తెలుసుకున్న కమిటీ సభ్యులు ముత్యాల వెంకట్ రెడ్డి, బొడ్డు సందీప్, శ్రీకాంత్ నాయక్ మరియు స్థానిక రైతులు తక్షణమే ఏసీపీ రాజుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఏసీపీ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన సీఐని మందలించడంతో పోలీసులు ఆమెను వదిలిపెట్టారు. అయితే స్టేషన్ నుండి పంపించినప్పటికీ, చట్టవిరుద్ధంగా ఒక పోలీస్ పెట్రోల్ వ్యాన్‌ను ఆమె వెనుక పంపి నిరంతరం వెంబడిస్తూ తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఒక మహిళా సామాన్య పౌరురాలిపై ఈ రకమైన నిఘా పెట్టడం సరైన పద్ధతి కాదని, తమ హక్కులకు భంగం కలిగించిన పోలీసు అధికారులపై ఉన్నతాధికారులు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కవుల సరస్వతి డిమాండ్ చేశారు.

# బంట్వారం సల్బత్తాపూర్‌లో ఘనంగా 'బడిబాట'

**బంట్వారం జూన్ 10 (జనం సాక్షి) :** బంట్వారం మండలం సల్బత్తాపూర్ జెడ్పిహెచ్ ఎస్‌జిహెచ్‌ఎం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలో 'బడిబాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని వివరించారు. సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు ఉంటాయని తెలిపారు. నిష్ణాతులైన టీచర్ల బోధనను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను, తల్లిదండ్రులను కోరారు.

# అందుబాటులో కంది విత్తనాలు

**బంట్వారం జూన్ 10 ( జనం సాక్షి)** ఈ వానకాలంకు సంబంధించిన కంది విత్తనాలు అంబుబా టులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు. మండలానికి సంబంధించి 22 క్వింటాళ్ల కంది విత్తనాలు ఆగ్రోస్ రైతు కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని, ఒక బ్యాగు నాలుగు కిలోలు ఉంటుందని, ఒక రైతుకి ఒక బ్యాగు మాత్రమే ఇస్తారని, అవసరం ఉన్న రైతులు పట్టా పాస్బుక్, ఆధార్ కార్డుల జిరాక్స్ కాపీలతో ఏఈవో లను సంప్రదించాలని తెలిపారు.

# మురళీధర్ దేశ్పాండే మృతికి టిపిఎస్కే సంతాపం

**ముషీరాబాద్, జూన్ 10 (జనం సాక్షి):** తెలంగాణ సకల కళల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, సినిమా, జానపద కళల పరిరక్షణ కోసం అవిశ్రాంతంగా ఉద్యమించిన ప్రజా కళాకారుడు మురళీధర్ దేశ్‌పాండే తుదిశ్వాస విడిచారనే వార్త తెలంగాణ సాంస్కృతిక లోకానికి తీరని లోటు. మురళీధర్ దేశ్‌పాండే మృతికి తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం (టిపిఎస్కే) సంతాపం తెలిపింది. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం తరపున ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించింది. వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. ఈ విషాద సమయంలో దేశ్‌పాండే కుటుంబానికి టి పి ఎస్ కే ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. ఆయన ఆశయ సాధనకు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు.మురళీధర్ దేశ్‌పాండే తెలంగాణ జానపద కళలను, సాంప్రదాయ కళారూపాలను బతికించడానికి, కళాకారుల హక్కుల కోసం గుర్తింపు కార్డులు వృద్ధాప్య పింఛన్లు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిరంతరం పోరాడిన యోధుడు. సినిమా రంగంలో తెలంగాణ వాటా, ప్రాంతీయ సంస్కృతి గుర్తింపు కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. ఆయన లేని లోటు తెలంగాణ కళారంగానికి పూడ్చలేనిది.

# ఘనంగా యువ నాయకుల పుట్టినరోజు వేడుకలు.



**ధారూర్ జూన్ 10(జనంసాక్షి) :** మండల పరిధిలోని నాగసముందర్ యువ నాయకులు వార్డు మెంబర్ బేగారీ రవీందర్, దామగాళ్ల ప్రవీణ్ కుమార్.ల పుట్టినరోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇద్దరి యువ నాయకులకు గ్రామ సర్పంచ్ కొలి వెంకటే శ్వర్, యువ నాయకులు జబ్బర్, యాదప్ప, శివకుమార్, అంజినర్సింలు, శ్రీనివాస్, విజయ్, పలువురు రాజకీయ నాయకులు యువ నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# జనంసాక్షి కథనానికి సత్వర స్పందన

**కోట్‌పల్లి జూన్ 10 (జనంసాక్షి):** కోట్‌పల్లి మండల కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర తాగునీటి కష్టాలపై జనంసాక్షి దినపత్రికలో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సత్వరమే స్పందించారు. గత కొన్ని రోజులుగా మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీవాసులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని జనంసాక్షి వెలుగులోకి తెచ్చింది. కథనం ప్రచురితమైన వెంటనే యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి, పాడైపోయిన బోరు మోటారును రిపేర్ చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. కాలనీవాసుల హర్షంతమ గోడును పట్టించుకొని సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన జనంసాక్షి పత్రిక యాజమాన్యానికి ఎస్సీ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. జనంసాక్షిలో వార్త రాగానే అధికారులు స్పందించి బోరు బాగు చేశారు. ఇక నుండి నీటి కష్టాలు తీరినట్లే అని మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై జనంసాక్షి ఎల్లప్పుడూ ముందుంటుందని, ఇలాంటి కథనాలతో అధికారుల్లో చలనం తీసుకురావడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు.



కోట్ పల్లి మండల కేంద్రంలో త్రాగునీటి కష్టాలు

జనంసాక్షి 07 Jun 2026 - Page 10
https://epaper.janamsakshi.org/clip/498675

# ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి





- సర్పంచ్ మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి
- ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం...

**శంకర్ పల్లి,జూన్ 10(జనం సాక్షి) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మండలంలోని మహాలింగాపురం గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం సర్పంచ్ మాచన్నగారి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీకి నిధుల కొరత ఉండటంతో కొంతమేర పనులు ఆలస్యం అవుతున్నాయని అయినప్పటికీ సొంత నిధులతో పనులు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.మరియు మిషన్ భగీరథ నీటితోపాటు గ్రామంలో 45కు పైగా బోర్లు ఉన్నప్పటికీ నీటి కొరతను సృష్టిస్తున్నారు. నీటిని వృధా చేయకూడదని అంతేకాకుండా కొత్తగా ఇల్లు నిర్మించుకునే వారు ఎవరైనా ఉంటే ఇంకుడు గుంతలు నిర్మించుకుంటే ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని తెలియజేశారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని చెత్తను రోడ్లపై వేసిన వారిపై జరిమానా వేధించడం పాటు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రజల ప్రాణాలకు,ఆస్తికి హాని కలిగించే శిథిలావస్థలో ఉన్న భవనాల యజమానులకు నోటీసులు ఇచ్చి కూల్చి వేయడం జరుగుతుందని తెలియజేశారు.విద్యుత్ సమస్యకు ప్రధాన కారణమైనటువంటి పాత ట్రాన్స్ఫార్మర్ మరియు ఓవర్ లోడ్ చాలా సంవత్సరాల తరబడి విద్యుత్ స్తంభాలకు ఉన్న తీగలను లాగకపోవడంతో ఈ విధమైనటువంటి సమస్యలతో విద్యు త్ సరఫరా పెద్ద సమస్యగా మారిందని విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.సమావేశానికి ప్రత్యేక అధికారిగా హాజరైనటువంటి ఎంపీ ఓ గిరిరాజు మాట్లాడుతూ...ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ, పారిశుద్ధ్యం,వ్యర్థాల నిర్వహణ పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి తిమ్మారెడ్డికి సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...గత రెండు సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధికి ఎన్నో సేవలు అందించిన పంచాయతీ కార్యదర్శి తిమ్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన పంచాయతీ కార్యదర్శి రాములు గ్రామ అభివృద్ధికి తన సహాయ సహకారాల అందించి గ్రామ అభివృద్ధికి మరింత తోడ్పడాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు, జి పి ఓ లు బాలరాజ్,మల్లమ్మ, ఏఎన్ఎం,అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఎంపీ అరుణమ్మకు కాంగ్రెస్ పార్టీ నాయకుల వినతి

**జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి) :** పాలమూరు బీజేపీ ఎంపీ అరుణమ్మ రంగారెడ్డి ఎత్తిపోతలో భాగంగా ఉన్న లక్ష్మి దేవిపల్లి రిజర్వేర్ సందర్శించారు ఇందులో భాగంగా జిల్లేడు చౌదరిగూడ రావడం జరిగింది ఆమెకు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందించారు తెలంగాణ రైతులు యాప్ వలన ఎరువు బస్తాలు పొందలేక పోతున్నారని ఎంపీ కి వివరించారు. ఈ కార్యక్రమంలో చలివేంద్ర పల్లి రాజు.మహిళా అధ్యక్షురాలు పిట్ట రజిత. సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పడిగళ్ల అశోక్



**వికారాబాద్, జూన్ 10 (జనంసాక్షి):** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బుధవారం వికారాబాద్‌లోని తన సోదరి డాక్టర్ సబిత ఆనంద్ నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ మండల మాజీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగళ్ల అశోక్, నియోజకవర్గానికి చెందిన పలువురు పార్టీ నాయకులతో కలిసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు మరియు పార్టీ కార్యక్రమాలపై వారు చర్చించి పార్టీ నాయకుడి జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేసి పార్టీ నాయకులతో కార్యకర్తలతో గడిపారు.

## గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

### ప్రిన్సిపాల్ డాక్టర్ ఇశ్రత్





**శామీర్ పేట్, జూన్ 10(జనం సాక్షి )** : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల షామీర్ పేట్ లో 2026- 27 సంవత్సరానికి అడ్మిషన్లు ఈనెల 20 వరకు కలవని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇస్రత్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కళాశాలలో బి కాం, (సి ఏ, బి ఏ ), బి ఎస్సి, కోర్సులలో సీట్లు కలవని తెలియజేశారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుని షెడ్యూల్డ్ క్యాస్ట్ ( ఎస్సి )మహిళ అభ్యర్థులకు అడ్మిషన్లు కలవని, ఆసక్తి కలవారు ఈనెల 20 లోపు పదవ తరగతి ఇంటర్మీడియట్ మార్కుల మెమోలు, కులం, ఆదాయం సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, ఇంటర్మీడియట్ టిసి, బోనాఫైడ్ మరియు 8 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో శామీర్‌పేట్ విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు .విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# ప్రజల సహకారంతో తులే కలాన్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతాం

### సమగ్ర గ్రామాభివృద్ధే ధ్యేయం.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు : తులేకలాన్ సర్పంచ్ సామ అశ్విని రవీందర్ రెడ్డి





**ఇబ్రహీంపట్నం, జూన్ 10(జనంసాక్షి)** ప్రభుత్వ అధికారుల సమన్వయంతో, ప్రజల పూర్తి సహకారంతో తులే కలాన్ గ్రామాన్ని అన్ని రంగాలలో ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడమే తమ ప్రధాన ధ్యేయమని గ్రామ సర్పంచ్ సామ అశ్విని రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. తులే కలాన్ గ్రామంలో బుధవారం నాడు సర్పంచ్ అధ్యక్షత న ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సభకు గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ సామ అశ్విని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధి కోసం పాలకవర్గం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి, అధికారుల తోడ్పాటుతో గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆమె ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.మఈ గ్రామ సభకు ప్రత్యేక అధికారిగా హాజరైన ఎంపీడీవో ప్రమీల నాయక్ మాట్లాడుతూ, ప్రస్తుతం వర్షాకాలం సీజన్ ప్రారంభం అవుతున్నందున ప్రజలంతా ఆరోగ్య విషయాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురుగు కాలువలను శుభ్రం చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి పనులను పకడ్బందీగా చేపడతామన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాబోయే వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా మార్చడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు.యువతకు మార్గదర్శకం -- సంక్షేమ పథకాల పంపిణీ:సమాజంలో పిల్లలు, యువత తప్పుదోవ పట్టకుండా మంచి మార్గం వైపు వెళ్లే విధంగా ఇంట్లో తల్లిదండ్రులు, గ్రామంలోని పెద్దలు బాధ్యత తీసుకోవాలని డాక్టర్ ప్రమీల నాయక్ గారు కోరారు. యువశక్తిని గ్రామాభివృద్ధికి ఉపయోగపడేలా ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తులే కలాన్ గ్రామంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, అలాగే నిరుపేదలకు ఆసరాగా నిలిచే చేయూత పింఛన్లను పారదర్శకంగా అందజేస్తామని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధి పనుల్లో రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా స్వచ్ఛందంగా సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# సమస్యల పరిష్కారంలో యువత ముందుండాలి : కీసర నర్సిరెడ్డి



**హయత్ నగర్, జూన్ 10 (జనం సాక్షి) :** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య సామ నగర్, సాహెబ్ నగర్ జనరల్ బాడీ సమావేశాలకు సిఐటియు మాజీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, సామ నగర్ సాహెబ్ నగర్ ల నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కీసర నర్సిరెడ్డి మాట్లాడుతూ నేడు యువత అనేక సమస్యలతో సతమతం అవుతుందని, వాటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, సమస్యలు పరిష్కరించలేక పాలకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరు పాకిస్తాన్, చైనా ఏజెంట్లని తప్పుడు ప్రచారం నిర్వహిస్తూ, ప్రజలను ప్రశ్నించే వాళ్ళని గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని, ఇది ప్రజాస్వామ్య దేశానికి గొడ్డలి పెట్టు లాంటిదని అన్నారు. భారతదేశంలో అన్ని మతాలకు అన్ని కులాలకు ప్రాతినిధ్యం వహించే దేశమని, సర్వమాన సమానత్వాన్ని పాటించే దేశమని అన్నారు. పాలకులు ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని, ఆ విధానాలను ఎండగట్టాలంటే యువకులు సన్మార్గంలో పోయి, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని కోరారు. సామ నగర్ నూతన కమిటీ అధ్యక్షులు వి రఘు, కార్యదర్శి ఏ శివ, ఉపాధ్యక్షులు బాలు, సహాయ కార్యదర్శి శ్రీకాంత్, ఆనగొంది పార్ధు, కమిటీ సభ్యులుగా భవాని ప్రసాద్, పరుశు రాం, చల్ల గంగయ్య, బి రాము

సాహెబ్ నగర్ నూతన కమిటీ

అధ్యక్షులు నవజీవన్ గౌడ్, ఉపాధ్యక్షులు కే అబ్బాస్ సాంకేతి గౌడ్, బి శుభం, బజరంగ్ సాయి, కార్తీక్, ఈ మనోజ్, కే జస్వంత్ లను ఎన్నుకున్నారు.

## వెంకటాపూర్ గ్రామంలో గ్రామసభ



**మొయినాబాద్, జూన్ 10, జనంసాక్షి:** 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా వెంకటాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ పెద్ద వేటి అర్చన- అజయ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. ముఖ్యంగా మహిళలు ఇంటి నుండి వచ్చే చెత్తను వేరు వేరు చేసి అందించాలని సూచించారు. మన ఆరోగ్యని మనమే కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఏవో అనురాధ, జీపీవో స్వప్న, ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ ప్రభాకర్, మహిళా సంఘాల ఏపిఎం మల్లేష్ ఏఎన్ఎం సిస్టర్, మన పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, అంగన్వాడి టీచర్ లక్ష్మీ మిషన్ భగీరథ యాదయ్య,నరేష్, పోలీస్ డిపార్ట్మెంట్ నుండి కానిస్టేబుల్ మరియు గ్రామ ఉపసర్పంచ్ ప్రభాకర్, వార్డు సభ్యులు మరియు విలేజ్ సెక్రటరీ నరేష్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామసభను విజయవంతం చేశారు.



## నూతన ఎంపీవోను సన్మానించిన వార్డు సభ్యులు మహమ్మద్ అప్సర్

**మోమిన్ పేట, జూన్ 10 (జనంసాక్షి) :** మోమిన్ పేట మండలంకు నూతనంగా వచ్చిన ఎంపీవో సంజయ్ కుమార్ ను గ్రామసభలో సన్మానించిన వార్డు సభ్యులు మహమ్మద్ అప్సర్, అనంతరం నూతనంగా వచ్చిన ఎంపీ ఓ సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధికి గ్రామ సర్పంచ్ అధికారులు వార్డు సభ్యులు సమన్వయంతో కలిసి పని చేసినప్పుడే ఆ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు అందుకు అందరూ అన్ని విధాలుగా సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్, వార్డు సభ్యులు మహమ్మద్ అక్సర్, రమేష్ పంచాయతీ కార్యదర్శి మల్లేష్ పాల్గొన్నారు.